శ్రీమ ద్వ్యాఖ్య చాంద్రికా

12౬౬౬

ఆమె వ్యభిచారిణా?



శ్రీమానాపురం అప్పారావు పట్నాయక్,

మూల్యం:
ఎనిమిదణాలు

శ్రీనివాసాప్రెస్,
రాజమండ్రి.

పబ్లిషరు;
కందుల గోవిందం
జనరల్ బుక్ డిపో, రాజమండ్రి.

తృతీయముద్రణ
కాపీలు 1000 లు.

ఇ. జి. నెం. ౯౪.
సె. .946.

1

‘‘చంద్రా! నన్ను క్రొత్తవానిలా చూచి బెదురుతున్నావా?’’

“నిన్ను కలుసుకొనకూడదని మా అమ్మ హెచ్చరించింది”

“ఏం చంద్రా! క్రొత్తవాడినా నేను!”

“క్రొత్తవాడివై వచ్చావు పట్నంనుంచి- పట్నంలో పెరిగిన మనుష్యులు అక్కడి మోసాలకు, అబద్ధాలకు అలవాటుపడి; తమ పల్లె తిరిగివచ్చినప్పుడు పట్నంలోని వింతలు విచిత్రంగా చెప్పి కదలించి కన్యలను వశపరచుకొంటారని—

“చంద్రా! నేను ఎదిగి చిన్ననాటినుంచి ప్రేమింపబడుతూండే కన్యవు నీవే. ఏ మోసం చేసినా, అన్యాయం చేసినా నీకు వరుడనే కదా”!

“నీవు పట్నంవెళ్ళి చెడిపోయావని యిక్కడ అందరూ చెప్పుకొనేవారు. నేను ఎందుకో మనసులో బాధపడేదానను. నిన్ను చెడు మార్గంనుంచి రక్షించవలసినదిగా మనసులో కోరేదానను భగవంతుని-

“అక్కడి స్నేహితుల మాటలునమ్మి మోసపోయి డబ్బును వారి ఆనందంకోసం ఖర్చుచేసేవాడను. వారిబలవంతం మీదనే బడి కూడమాని ఆటల వ్యామోహంలో కాలం గడిపేవాడను—”

“మీనాన్న పంపుడబ్బు చదువునకు వినియోగించుకొనలేదా?

“లేదుచంద్రా! మన పల్లెలోని నిష్కల్మష స్నేహితులు కారు అక్కడివి. అక్కడ అంతా స్వార్థపరులు. స్తోత్రపాఠములు చదువడం చక్కగా నేర్చిన మేధావులు. వారిబలవంతంలోనే అనూహ్యంగా చరించి మా నాన్న పంపే ధనాన్ని నిజంగా దుర్వినియోగమే చేసుకొన్నాను. అందుచేతనే చదువుకు స్వస్తిచెప్పి తిరిగి వచ్చివేశాను—”

“ఇహ వెళ్ళనక్కరలేదా ఆనంద్!—”

‘వెళ్ళను. నానిశ్చయాన్ని మానాన్నగారికి నారాకతోనే విని పించాను. నాచదువునుగూర్చి చెడుగా వింటుండే మానాన్నకు నాకోరిక ఆశ్చర్యమనిపించక అంగీకరించారు.”

మున్సబుగారి కొడుకు పట్నంలో పాడుఅయినాడని అందరూ అంటే నామనసు ఎట్లానోమారేది. అసలు నీదృష్టిలో నేను జ్ఞాపకం ఉంటానా అనిపించేది—”

“చంద్రా! నీకంటె నాకీ ప్రపంచంలో ప్రియతమమైనది లేదు. మొన్న మాబడిసెలవులలోకూడ నేను నీకోసమేగా వచ్చింది! నీవు అప్పట్నే తాతగారి యింటికివెళ్ళినావని విని ఈఊరులో ఉండ నిష్టములేక పట్నంపోయాను—

“అవును. నన్నుగూర్చి మాయింటికివచ్చి పదేమారులు అడిగావనికూడ విన్నాను. అందుకే మాఅమ్మయిప్పుడు నన్ను మరీ హెచ్చరించి మాయింటినుంచి కదలకుండా అవుతోంది.

“అవును. నేను ఈఊరువచ్చిన మొదటిరోజున మీయింటికి నిన్ను కలుసుకొన వచ్చాను. అప్పుడు మీఅమ్మనావల్ల అనూయను కనబరుస్తూ నీవు యింటలేవని చెప్పింది. నేను తిరిగి ఏదో అడగబోతూండగనే నామాట వినకుండ పశువులశాలలోనికి వెళ్ళిపోయింది. నీతో నాకలయిక నీతలిదండ్రులకు యిష్టంలేదని అప్పుడు తెలుసుకొని, గారణం అరయలేక తలవంచుకొని యింటిదారిని పట్టివచ్చాను.’

‘ఆనంద్? క్షమించు. నీవల్ల నాశీలం చెడుతుందేమోననే బెంగతోనే మాఅమ్మ భయపడుతూ అనూయతను చూపుతూంది. నీవు నాకొరకు చూస్తున్నావనికూడ నేను ఎరిగే నిన్ను కలుసుకొన మూడుదినములనుంచి ప్రయత్నిస్తూ నీవు ఈవేళలో యిక్కడ ఉంటావని ఎరిగి యిక్కడకు వచ్చాను.”

"చంద్రా, ఎందరకు ఎట్టి అపోహలు కలిగినా నీవు మాత్రం నాయెడ్ల నమ్మకం కలిగి ఉంటావని ఆశించాను— ఆశతోనే తిరిగి వచ్చాను—"

"నీవు అక్కడ చాలమంది స్త్రీలతో సాంగత్యం మెర్పరించినదని కూడ విన్నాను."

'అబద్ధం చంద్రా; ఎన్ని తప్పుడు త్రోవలు తొక్కినా నేను మాత్రం ఏ స్త్రీకి లొంగలేదని గర్వంగా చెప్తున్నాను- వారి కృత్రిమ సౌందర్యములు నన్ను మోసగించలేకపోయినాయి నిన్ను మాదిరి మనసార ప్రేమించి, స్వచ్ఛతతో నిన్ను అన్నివేళల చూడగలిగే ఈనాకళ్లకు అక్కడ స్త్రీల సౌందర్యములు నన్ను మోసగించి అకర్షించలేకపోయినాయి—

"ఆనంద్? పట్నంమాటలు బాగా పట్టుబడ్డాయా? అంటు చిరునవ్వుతో ఆనాని మాటలకు సిగ్గుతో తలవంచుకొంటూ —

"చంద్రా, నిన్ను మోసం చేయుకుందు తలంపడం నన్ను నేను మోసం చేసుకొనడమే అని నేను ఎరుగుదును నాయుడు నీకిట్టి దుర్భ్రాంతి కలగడం నాదురదృష్టం'

"ఊరకే తమాషాగా అన్నమాటలకుకూడ విచార పడుతున్నావా?

"చంద్రా, నీఅనుగ్రహమే నాఅదృష్టమని అనుకుంటూన్న నాకు—"

"ఆనంద్! ఇహ నీవు పట్నం వెళ్ళకూడదని కోరుతూన్నాను నేను—"

"నీకోరికకు అంగీకరిస్తున్నాను నేను—

"ఆనంద్! నీవు నాముందుచేసిన ప్రమాణములు జ్ఞాపకంలో ఉన్నావా.—

'చంద్రా! ఎలామరువగలుగుతాను!— నీతో గడపిన మధుర ఘట్టాలు ఎప్పటికీ నాదృష్టిపదంనుంచి తప్పిపోవలేవు నీవుకూడ బల వరచి చెప్పడంచేతనే చదువుకొరకు పట్నం వెళ్లాను. ఆచదువులో తంత్రములు అలవడేజ్ఞానం ఉంటుంది. మనపల్లెలోఉండే శాంతి, పరోపకారదీక్ష, సహృదయమ ప్రేమ అక్కడమచ్చుకు కూడలేము. అందు చేతనే విసిగి తిరిగి వచ్చివేశాను.''

'అవును, అలానే విన్నాను నేనుకూడా. అందుచేతనే పట్నం చూడ ఎన్నడూ బయలుదేరనేలేదు.''

'వద్దు చంద్రా!— నీలాంటిస్త్రీ ఈవయస్సులో అక్కడతిరుగ కూడదు. అమాయకంగా తిరిగే పల్లెటూరివారి చూపును చెడుగా అర్థం చేసుకొని అక్కడివారు దోషులుగా పరివర్తించి చూస్తారు అక్కడకు నీవు వెళ్ళకూడదు.''

'ఆనంద్! అత్తిపెడవల్లకారలేరు నేను వెళ్ళనని చెప్పాను కదా!'' అంది చంద్ర ఆతనికి చేరువగానడచి ఆతనికండ్లలోనికి చూస్తూ—

"చంద్రా!— నీకు ఈమధ్య పెండ్లిసంబంధములు వచ్చినట్లు కూడ విన్నాను—''

'ఆతిరువాతిసంగతులు కూడ విన్నావు దా!—''

'అవును. ఆసంబంధములు నీవు అక్కర్లేదని త్రోసివుచ్చావని కూడ విన్నాను—''

"ఆనందును కోరే ఈమనస్సు మరియొకరితో వివాహానికి అంగీ కరించగలదా!—''

"చంద్రా!— నీకోరికకు అన్యథా జరుగదు. మానాన్నగారు కూడ మనప్రణయగాథలు పూర్తిగాఎరుగుదురని మానేజరు సుంద రయ్యవల్ల విన్నాను—''

"మీనాన్నగారా మనకలయికనుగూర్చి వినకమా!"

"ఫరవాలేదు. తొందరపడకుము. మనఅన్యోన్యతను ఎరిగిన నాతండ్రి మనప్రేమకలయికలనుగూర్చివిని చాలఆనందపడ్డారట. నీవు ఈపల్లెలో అవతరించిన అవతారజగన్మోహన లక్ష్మివని ఆయనే నోటారస్తుతించారట. నీముఖంలో లక్ష్మీకళతాండవిస్తూ దనీ నీవివాహంతో నా అదృష్టం ఫలిస్తుందనీ, చాలబాగుపడిపోతానని పరవశంగా అనీ. నిన్నే కోడలుగా చేసుకొంటానని నేనుకోరకుండానే ఆయనగారే అన్నారట—"

"ఇది నిజమా ఆనంద్!—"

"నీదగ్గిర అబద్ధమా?—ఓవేళ మానాన్న. అంగీకరించకపోయి నా మనపెండ్లి ఆగదని నీకువాగ్దానం ఇచ్చానుకదా!—"

"ఆనంద్?—నీరాకకోసమే నిరీక్షిస్తూ. నీతోస్వేచ్ఛగాతిరిగి, కలసిఉండే అధికారంకోసమే ఆశిస్తూ—ఇచ్ఛగా మమకారంలో ఊగిసలాడుతూ—స్వప్నములలో నిన్ను చూస్తూ—మనసు ఆనాడే నీకు అంకితంచేసాను. ఆదరిస్తావనికూడ నేనుమెరుగుదును. అందుచేతనే—

"చంద్రా!—నీవు నాహృదయసామ్రాజ్యలక్ష్మివి. ఈహృదయంలో మరిప్రేమకనూ చోటులేదు. నీతోనే నాజీవితం దొర్లిపోవాలి, పూర్తిగా నీలోఐక్యమయిన జీవినినేను. నామీద అధికారం నీకు ఏనాడోయిచ్చాను. నీశాశనంమీదనేగా నేను పట్నం చదువుకు పోయాను!—"

"చదువుకొని రావలసినదిగా కోరానుగాని, చెడిపోయి రావలసినదిగా కోరానా నేను!—"

"నీవు నాచెంతనేఉంటే అంతమాత్రమయినా చెడేవాడినా

కాదు, నీఎడబాటును నీవేశాశించడంచేతనే ఈలాంటి మార్పుకైనా కారణమయింది—'

"ఆనేరం నానెత్తిన తోస్తున్నావా!—"అంది వారగా చిరునవ్వుతో చూస్తు—

"భర్త దోషానికి భార్యయే కారణమౌతుంది—'అంటూ ఆమె శిరఃపమిటను ఆమె బుజాలచుట్టూ తిప్పి నవ్వించాడు—

అతడు ఆమెకు చేరువగాచేరి తాకుతూ ఆమెమొహాన్ని తన వంకకు త్రిప్పుకొంటూంటే చంద్రిం సమ్మోహనశక్తివంతమైన తన కండ్లచూపులను అతనివంకకు ప్రసరిస్తూ అతనిమీదకు ఒరిగింది.

ఆనంద్ ఆమె బుజాలను తనవ్రేళ్ళతో దగ్గిరకు లాగుకొంటూ ఆమె సున్నితమైన శరీరసౌరభ్యం మీదకు వ్రేళ్లనడకలను సాగింప చేస్తుంటే, రహస్యస్థలాల తాకుళ్ళకు ఒళ్ళంతా ఝల్లుమంటూ ఆమె కుతిలిగింతలు పెట్టినట్లయి శరీరాన్ని దాచుకొంటూ నవ్వింది—

ఆనంద్‌కూడ ఆమెనవ్వుకు శృతికలపి దూరంగా ఆమెను చేయి పట్టుకొని జామితోటవైపు లాగుకొని పోతూంటే చంద్రిం జారిన పమిటనైన సర్దుకొనకుండా నవ్వుతూ అతనివెనుక పరుగెడుతూంది.

విరిపెద్దనవ్వులు తోటలోనిచెట్లను కదలిస్తున్నాయి.

ఆపరుగులో అతనికండ్లు వేటిమీదనిలచి ఆనందిస్తున్నాయో గుర్తించిన చంద్రిం అతనిని వెక్కిరించి నవ్వింది.

ఆనంద్ వెర్రిగా ఆమెను దగ్గిరకు లాగుకొన్నాడు.

కోయిల అరచింది.

చట్టున అదరుపాటున యిద్దరూ దూరమై పైకిచూచారు—

మరల అరచింది కోయిల.

చంద్రిం ఆనంద్‌లు నవ్వుతో అస్త్రాలాన్ని విడచి దూరంగా నడచి పోతూన్నారు.

అంటే ఆకోకిలకూడ తమను ఆక్షణంలో చూడడం సిగ్గనించిందికాబోలు ఆప్రేమీ ప్రేమికులకు- అడ్డులేని ప్రేమలోకాని పోతున్నారు—

2

కస్తూరి వలన అంతాకలసి ఒకవేయి యిండ్లుగల పల్లెగ్రామం-

చంద్రం పుట్టి పెరిగినది ఆఊరులోనే...

చంద్రం చక్కగా పెద్ద వంశీయ సంతతికి చెందిన పిల్లలా చిన్నప్పటినుంచికూడ అగుపించేది-

ఆమె చేరదీసి నేత్రాలను చూచిన ప్రతివారూ మహాజ్యోతిష్యం తెలిసిన యతీశ్వరులుగానే అడగకుండ ఆమె అదృష్టవంతురాలని చెప్తూండడం మొదటినుంచీ వాడుకలోనే ఉండేది.

యిప్పుడు చంద్రం వయసుపదునెనిమిది సంవత్సరాలుంటాయి.

మొదటినుంచి పల్లెటూరి వాతావరనంలో పెరిగిన చంద్రం చాల చలాకీగా కండపుష్టితో అగుపించేది.

ఆమె యౌవన తరుణపు బిగినిచూచి ఆశగా ఆమెవంకచూడని మగతనంగల మగాడు లేడు.

ఆమెతోమాట్లాడ ప్రతివానికీ కోరిక ఉన్నా ఆమెకు అందానికి సరితూగే పెంకితనం ఉండడంచేత ఆమెను చేరడానికి వెనుకంజ వేసేవారు.

ఆమె చనువుతోకూడిన పరిచయమంతా చిన్ననాటినుంచి ఆ ఆనంద్‌తోనే—

ఆనంద్‌యే ఆమెకు తగిన ఉజ్జీఅనీ, ఆతనితోడి వివాహమే ఆతనికి తగుతుందనీ కస్తూరి వలసలో చిన్నలదగ్గర్నుంచి ముసలి ముత్తైదులు వరకు అనుకొనేవారు.

చంద్రం ఆనంద్‌ల అన్యోన్యత ఎరిగినవారి తలిదండ్రులు వారిద్దరికీ వివాహం చేయాలని మనస్సులలో అనుకొన్నా ఒకరినొకరు ఎదురుపడి అనుకొనలేదు.

ఆతరువాత ఆనంద్ పట్నం చదువుకివెళ్ళడం, అక్కడ దుర్వ్యసనాలకు చిక్కి పాడుఅయినాడని పేరురావడం జరిగినతరువాత చంద్రం తలిదండ్రులు ఆసంబంధం పట్ల విముఖతచెంది తనకుమార్తెను మరొకవరునకు కట్టిబెట్ట నిశ్చయంలో ఉన్నారు.

బిళ్ళులేక తిరుగగొట్టబడిన ఉత్తరాలలాగ తన్ను అటగవచ్చిన సంబంధాలు నన్నిటినీ తిరుగగొట్టేసేది చంద్రం. ఆవయసులో యింకా పెండ్లిలేకుండ ఉండకూడదని తలిదండ్రులు హెచ్చరించినా చంద్రం వారిమాటలను పెడచెవిని పెట్టింది. ఆమె ఆనంద్‌కి చేసిన బాసలు, ఆతనిభర్తగా కోరే తనహృదయనిశ్చయం ఆమెమనస్సు యితరవరుల మీదకు లగ్నమయ్యేదికాదు—

ఆనంద్ తనకు మోసంచేయడని ఆమెమనస్సు ఆమెకు గట్టిగా చెవుతూండేది.

ఆతనికోసమే ఆమెమనస్సు ఆయత్తపడుతూండేది.

ఆనంద్ పట్నంనుంచి తిరిగిరావడం ఆనాటికి మరల వారు కలుసుకొన జరగడంచేత ఆపరస్పర ప్రేమికుల ఆనందం—

వేడుకతో పరస్పర కలియకను కోరే యువతీ యువకులకు సమావేశ సందర్భమైనప్పుడు ఆక్షణాలమధురం నరాల బాధ—హృదయవేగం రక్తంవేడిమీదే ఊహించాలి.

ఆనంద్ కస్తూరివలన మున్సబుగారి ఏకైక పుత్రుడు— చదువు సంధ్యలలో అంత నేర్పులేకపోయినా వేషభాషలలో మాత్రం పట్న వాసం స్టూడెంట్సుకు తీసిపోడు.

పచ్చని శరీరచ్ఛాయతో- నల్లగా మెలికలు తిరిగిన శిరోజముల అందంతో చంద్రంకు అన్నివిధముల తగిన జోడీగా అగుపిస్తాడు—

మున్సబుగారికి పదిహేను ఎకరముల ఫలసాయం ఉంది. ఆ రాబడితో ఒకరికి చేయిచాచకుండ గౌరవజీవనం సాగిస్తూన్నారు ఆ ఊరిలో- అంటే- మున్సబుగారు ఆ ఊరిలోని మోతుబరులలో లెక్కగాకపోయినా పరోదాను అండగా చేసుకొని మంచిపలుకుబడితోనే కాలాన్ని దొర్లిస్తూన్నారు.

ఆతని స్వల్పరాబడితోనే కుమారుడు ఆనందుని పట్నంచదువు కొరకు పంపడం, అక్కడ సరియైన పద్ధతులలో చదువుపట్టుబడక ఆనంద్ పట్నంనుండి తిరిగివచ్చివేయడం జరిగింది.

చంద్రం తండ్రికమున్నవృద్ధుడు- ఆయనపేరు రంగాప్రసాద్ కాని, ఆయనను "రంగా" అని మాత్రం పిలుస్తూంటారు ఆ ఊరిలో—

రంగాగారికి పదిఎకరముల పల్లంనేల ఉంది. ఆభూమి కాలువ గట్టునే ఉండడంచేత వర్షములతో నిమిత్తంలేకుండ ప్రతిసంవత్సరం మంచి పంటపండుతూంటుంది. రంగాగారే పాలేరులను పెట్టి స్వయంగా పంటలను పండించుకొనడం పరిపాటు—

చంద్రం మొగరాయుడులా చిన్ననాటినుంచి తండ్రికి తోడ్పడుతూ వ్యవసాయవ్యవహారములను ఆమెదగ్గరఉండి స్వయంగాచూచుకొనేది.

రంగాగారి ఏకైకసంతతిక కుమార్తె చంద్రం ఒక్కర్తె కావడంచేత ఆమె తలిదండ్రులకు ఆమెపట్ల అధిక అనురాగం- ఆమూల్య

ద్దును చెల్లించడమే వారిముఖ్య ఆశయంగా పెట్టుకొని ఆమెను అతిగా రాభంగా చూచుకొనేవారు—

ఆదినం మున్సబుగారు గ్రామసావడిలో విచారణలు ముగించి హాలులో కూర్చున్నాడు. ఆనంద్ అప్పుడే చంకలోవున్న కంతో యింటిలోనికి వస్తూన్నాడు.

"ఆనంద్! యిదేనా భోజనానికి రాక! యిప్పుడు ఎంత అయిందో చూచావా?" అన్నాడు మున్సబుగారు.

"భోజనానికేగా! ఎప్పుడు వస్తేనేం! ఊళ్లేలాలా? ఉద్యోగం చేయలా?—"

"ఐతేమాత్రం- వేళకుభోజనం చేయవద్దటరా మరి!"

"అందుకేగా చేరుకొన్నాను యింటికి!"

"ఎందుకూ ఆచురచురలు! మళ్ళీ పట్నంలో డబ్బుతగలేసిచదువాలని ఉందా?"

"అక్కడి చదువు అక్కర్లేదని ముందుగనే చెప్పాను.'

"మరి?"

"అక్కడకు వెళ్ళబుద్ధి పుట్టదు. యింటిదగ్గరఉండబుద్ధీపుట్టదు. ఏమిచేయాలో అర్థంకాదు."

"అర్థంకాని దానికి మామీద చరుగ్రమంటే ఏలా?' అన్నారు. మున్సబుగారు- అంతలోనే తండ్రీకుమారుల సంవాదమును వింటూన్న యింటి యిల్లాలు రత్తమ్మగారు చిరునవ్వుతో హాలులోనికి వచ్చి—

"ఆమాత్రం గ్రహించలేరూ? వాడికి ఏదో ఒకయింటిపిల్లను చూచి పెండ్లిచేస్తే ఆబంధంతో యిహాయిల్లు కదలకుండ దానినే అంటిపెట్టుకొని ఉంటాడని నాడిఅభిప్రాయం. పోనీ అలాచేసివేయకూడదూ? వయసువచ్చినవాడిని అలా నిర్బంధనలో పెట్టిఉంచితే పాపంకాదూ?" అని అంటూంటే మున్సబుగారు చిరునవ్వుతో

"నేనుమాత్రం వద్దన్నానటే! వాడుచెప్పకపోతే నాకేం తెలుస్తుందే వాడిగోడు!" అని తండ్రిఅంటూంటే ఆనంద్ అక్కడ నిలువకుండ తనగదివంకకు నడచిపోయాడు.

"వాడు ఏమనిచెప్పుకొంటాడు మీతో! పెళ్లాం కావాలని మీరుచెప్పుకొన్నారా మీచిన్నప్పుడు!'

"ఆనాటిరోజులే వేరు. ఇప్పుడు ఈవెధవలు కంటికినచ్చిన దానిని తామే ఏరుకొని తెచ్చుకొని కట్టిపెట్టమంటారు. పెండ్లికిముందు నిన్ను నేనుచూచే కట్టుకొన్నానంటావా?'

"ఏకాలం ముద్దులు ఆకాలంలోనే జరుగాలి. వాడుకావాలనే దానినే కట్టిబెట్టకూడదూ! నిశ్చింతిగా యింటిలోనే పడిఉంటాడు. అప్పటితోగాని వాడికిసంసారబాధ్యతకూడ నెత్తికి ఎక్కదు-"

"నేను కాదన్నానా? సుందరయ్యగారి కుమార్తెను కోరియిస్తామంటూన్నారు. అన్నిలాంఛనాలు జరిపి వేయినూటపదహారులు కట్నం యిస్తామంటూన్నారు- పిల్లకూడ బాగుంటుంది—'

'వాడిచెవులో వేశారా?'

"అడిగాను- ఆమాట అసలు వినుపించుకొనన్నట్లు జవాబు చెప్పకుండానే వెళ్లిపోయాడు'

"వాడికి రంగాగారి అమ్మాయి చంద్రంను కట్టుకోవాలని ఉంది. ఆపిల్లనుచూచి ఆనందించడానికే వారిపొలాలవంక కే పోతాడు మనవాడు—'

"అవును. అదీ విన్నాను- ఆపిల్లను వాస యివ్వడానికి అంగీకరిస్తే నేను మాత్రంవద్దంటానా? రంగా తరువాత వారిఆస్తి అంతా చంద్రానికే చెందుతుందనే కారణంచేత కట్నాలుల అక్కర్లేకుండానే ఆపిల్లను కోడలుగా చేసుకొనడానికి చాలమంది అడుగుతూన్నారట—'

"అవును. డబ్బున్న సుందరపురంవారూ, మణ్యాలవారు ఇంకో చాలమంది అడిగినారట. ఆపిల్ల తలిదండ్రులు ఎందుచేతనో ఆసంబంధాలను త్రోసిబుచ్చారట"

"వాళ్ళగిరాకీ బాగుంది. పిల్లకూడ సురూపి. పది ఎకరాల పల్లం ఎప్పటికైనా ఆమెకే దక్కే అవకాశంకూడ కనబడుతూంది"

"అందుకే అడగమన్నాను. వారు అంగీకరిస్తే—'

"అంతటి పెద్దసంబంధాలువస్తేనే త్రోసిబుచ్చినప్పుడు మనకు యిస్తారా ఆపిల్లని! అదిగాక మన వాడి ప్రవర్తన అప్పట్లో గుప్‌మంది ఆనాస్త్రీఅనేవాడట! అరంగయ్య! పనికిమాలినవానికి వారి చంద్రిం భార్య కాలేదని—

"ముసలిదాని మాట ఆయింటిలో చెల్లేదేముంది! —అతని భార్య రామయ్యమ్మగారి అంగీకారం మీదనే ఆధారపడి ఉంటుంది ఆపిల్ల వివాహం—"

"మనవాడిలో ఏం గొప్పతనం చూచి మొగ్గుతుంది ఆమె మాత్రిం!—చదువా-సంధ్యా!— సేద్యమైనా చేయడం చేతరాని చవటవాజమ్మ మనవాడని వాళ్లకు తెలియదనుకొన్నావా!

"బాగుంది చ్వాంశ!—మీరే యిలా తిట్టడం మొదలెడతే యిచ్చేవారయినా యిస్తారా పిల్లని!—"

"ఐతే—నీవేవెళ్లి—అడిగి—లేదనిపించుకొని రా!-"

"లేదనిపించుకోవడం ఏం!—తప్పక యిస్తారు-"

"ఎందుచేత ఆధైర్యం!—"

"ఇది ఊళ్ళో సంబంధం. కుమార్తె వారి కండ్ల ఎదుటనే కాపరం చేసుకొంటుంది. వారి యింటిలోనే చంద్రిం ఉండవచ్చును. కలసి వచ్చిన సంబంధంలా ఉంటుంది. పైగా చంద్రికు మన ఆనంద్ అంటే అభిమానం యిష్టంకూడ. వీడితో పెండ్లికి ఆ పిల్లకూడ అంగీకరిస్తుంది. అడిగి చూడండి— తిరువాత వాడి అదృష్టం—"

"చంద్రినవారు యివ్వడానికి అంగీకరిస్తే వీడు అదృష్టవంతుడన్నమాటే ఈనాడే కలిపి చూస్తాను-'ఊ' అన్నారంటే వచ్చేశ్రావణమాసంలోనే వివాహం—"

'ఈ మాటలింటే మా ఆనంద్ మీకాళ్లకు నమస్కరిస్తాడు. వాడి మనస్సంతా ఆపిల్లమీదనే ఉంది—'

'ఇదంతా కాలమహిమ!—ఊ- కానియ్యి!—ముహూర్తం ఏర్పరచి రంగయ్యగారి యింటికి నేనే స్వయంగా వెళ్లివస్తాను."

3

"రంగయ్య తాతా!—"

"ఎవరు?—వీరన్న కాదా! —"

"చిత్తం. నేనేనండి—"

"ఏం!—పనిమీద వచ్చావ్!—

"ఏనేముంది!—చూచి పోదామనే వచ్చాను-"

"ఊరకే రావు. నాకు తెలుసు- కూర్చో!- యిప్పుడు జమీందారుగారి కొలువులోనే ఉన్నావా!-"

"ఆ! అక్కడనే పనిచేస్తూన్నాను. జమీందారుగారంటే జ్ఞాపకం వచ్చింది. యిప్పటి యువరాజుగారికి అస్తమానం మీమాటే!—మీగురించి!"-

"మనుష్యులను గురించి ఆయనకేం తెలుసు!—వింతగా మాట్లాడుతూన్నావే!—"

"వింత ఏముంది!—మీయింటికి అదృష్టం పట్టనుందని గ్రహించాను—"

"అదృష్టమా? —"

'అవును. యువరాజాగారు మంచి ధర్మప్రభువులు. ఆయన ధర్మానికి అడ్డులేదు. మొన్న ఒక బీదముసలివానిమీద కనికరం కలిగి రహితాపురంలో ఐదు ఎకరముల పంటభూమి వ్రాసి యిచ్చి వేశారు. మొన్న ఒక బీదవాడు యాచనకు రాగా వంద రూపాయలు పారవేశారు—"

"అంత మంచివాడా?—"

'ఏంశమాట! అసలు ఆయనముఖంలోనే ఉంది. ఆలక్ష్మీకళ. ఆతని అందాన్ని చూస్తూంటే మగాళ్ళకే వ్యామోహం కలుగుతూంటుంది. పరకాంతలంటే అసలు కన్నెత్తిఅయినా చూడని సహృదయుడు—'

"సముద్రం అవతల చదువుకికెళ్లి వచ్చాడంటారే ఆయన. వయసుకూడ ముప్పది సంవత్సరములకు మించిఉంటాయనే అనుకొంటారు. ఆయనను చూస్తే తండ్రిని చూడనక్కరలేదట కదూ!

'అవును. ఆయనకీవి అంతా ఆతనిలోమూర్తీభవించి ఉంటుంది ఖర్చుకి వెనుదీయని జల్లాదారుడు.'

'ఆయనతండ్రితో సమానవయస్కుడులాగే అగుపిస్తాడటకదా!

'అవును. ఆయింటినంరక్షణలో అలాగేఅగుపిస్తారాయన'

"పీరన్నా! నీవుఆయననుగూర్చి అంతమంచివాడని చెపుతావ్ ఊరిలో మరోకలా అనుకొంటారు—"

"ఇదిగో తోకఅంటే- అదిగో పులిఅంటారు. ఆయనదగ్గరఉండి పనిచేస్తూన్న ఆయన మంచిచెడ్డలు నాకంటే పైవారికి ఎక్కువతెలుస్తాయంటారా?"

"అవును. ప్రస్తావనలో అంటూన్నాను. ఆయన ఎట్టివాడు అయితే మనకేం కావాలి!"

'అంతేలెండి, కాని- బుద్ధిపుట్టి ఒకరిమీద అభిమానం కలిగిందంటే శరీరం కోసియిస్తారు. ఆయింటికి బంగారుగోడల్ని కట్టిస్తారు'

"త్రాగుడు అలవాటు ఉందటకదూ!"

"ద్రాక్షరసం పుచ్చుకొంటారు. ధనికులు- వారికి ఎట్టి అలవాటులున్నా దోషంలేదు—

'కావచ్చును—"

"మీఅదృష్టం పండింది. మీమీద వారికిఅనుగ్రహంకలిగింది.

'ఆయనకు మామీది అనుగ్రహమునకు కారణం!"

"యినాంగా కొన్ని ఎకరములు మీపేరను వ్రాస్తా మంటూన్నారు. మీపల్లంభూమిమీద విధింపబడిన అధికపన్నులను ఈక్యాంపులోనే తగ్గించివేస్తానన్నారు. మీరువచ్చి చెప్పుకొండి రంగయ్యాగారూ! నేనుకూడ ఉంటానుగా—"

"మామీద వారికి అట్టిఅనుగ్రహం కలుగడానికి కారణం!"

'చెప్పమంటారా? మీరు మరోలా ఎంచవద్దు. నేను మీ బిడ్డవంటివాడ్ని. నేను ఎవరితోనూ ప్రాణంపోయినా అనను. ప్రభువులతోటిమాట. వచ్చే అదృష్టాన్ని ఈస్థితిలో ఆపకూడదు.

'అసలువిషయం చెప్పడంలేదు.'

'ఆయన పరస్త్రీలను కన్నెత్తిచూడరని చెప్పానుగా!"

'అవును. ఐతే!—"

'మొన్న చంద్రం పొలమునుంచి పశువులను తోలుకొనివస్తూంటే యువరాజాగారు క్యాంపు గుడారంలోనుంచి చూచారట. అప్సరస కాంతలాంటి మనచంద్రం సోయగం అతనిని కవ్వించి వ్యామోహ పరచింది. ఎన్నడూ చలించని వారిమనస్సు ఈనాడు చలించింది—"

'ఐతే ఏమి చెప్పవచ్చావు వీరన్నా —

'ఆలోచించండి. ఈసంగతి ఎవరికీ తెలియదు. ఆమె భవిష్య త్తుకు అన్యాయం జరుగకుండ రహస్యంగా ఆయనతో ప్రావకం సంపాదిస్తె మీరు కుబేరులు అవుతారు. ఆయనను చూచిందంటే చంద్రం కూడవప్పుకొంటుంది. ఏదో నాలుగుడబ్బులు ముట్టెఅవకాశము వచ్చి నప్పుడు వదులుకొనగూడదు—"

'వీరన్నా! మేము సంసారులమని తెలుసునా? వాడికి బుద్ధిలేక పోతే నీబుద్ధి ఏమైంది! వారు అట్టివారు కారని ఆయనకు చెప్పవద్దా-'

"చెప్పాను. ఎంతచెప్పినా వినేపద్ధతిలోలేరు. ఒక్కమాటు చంద్రింవస్తే ఎంతసొమ్మైనా అయినా యిచ్చుటకు—'

'చాలు వీరన్నా! డబ్బుకొరకు యోచించి శీలం పాడుచేసుకో మని నీవుకూడ సలహాయిస్తూన్నావా? మున్సబుగారి అబ్బాయితో చంద్రిం వివాహం స్థిరపడింది. వివాహం కాబోయేకన్య జీవితంపాడు చేయడం ప్రభువులకు ధర్మంకాదు—"

'ఈసంగతి మరియొకరికి తెలియకుండ జరిగిపోయే అవకాశం నేను చూపుతానుగా!"

'యిహ ఆమాటలుకట్టిపెట్టు. కూటికి పేదనైతే కులానికికాదు వంశ గౌరవం అవసరం. మాదిబోగం కులంకాదు. వెళ్లువీరన్నా— ఈమాటలతో మరల మాగుమ్మం ఎక్కకు."

'రంగయ్యగారూ! కోపించకుండా కొంచెం యోచించండి. చంద్రిను ఆయన సులువుగా వశపరచుకొనగలగలరు. కాని—'

'ఆ! ఏమంటూన్నావ్!"

"యువరాజాగారు స్వయంగా చంద్రింను ఎదురుపడి అడిగితే ఆమె అంగీకరించి తీరుతుంది. యౌవనంలోఉన్న చంద్రిం ఆతని ఆనందానికి ముగ్ధరాలై—'

'వీరన్నా! జాగ్రత్త! మాచంద్రింన్ను అంతతేలికగా ఎంచవలదు—"

పెండ్లి ప్రయత్నం లేకుండానే ఆనందంతో రహస్యంగా సంభో గసుఖాలను అనుభవిస్తూన్న చంద్రం యువరాజు కోరికను తోసి బుచ్చగలదా?

"వీరన్నా! ఈనాడు మాకుటుంభగౌరవమును పెరికివేయునిశ్చ యముతో యిక్కడికువచ్చి వాదనకు దిగుతూన్నావా?"

"కాదు—ఒక్కమాటవినండి. మీాబాగునుకోరి యిచ్చుటకు వచ్చాను- ఈరహస్యం ఎవరికీ తెలియకుండ కాపాడుబాధ్యత నాది. ప్రమాణంచేసి చెవుతూన్నాను. ఈరహస్యం ఆమె పెండ్లికి అడ్డు రాకుండ—"

"నీచుడా! రంగా అంటే ధనాశాపరుడనే నమ్మకంతో యి క్కడకు వచ్చారా? కులస్త్రీలను చెరుపచూచే పిశాచరుడవానీవు! రక్కసుడా! నాఅరుగు దిగు—" అని రంగా పౌరుషంగా బొబ్బలిలా మునలికంఠంతో గద్దిస్తూంటే—

'రంగా బాబూ! యోచించండి. ప్రభువులు తలచుకొంటే- దెబ్బలకు కొదువయుండదు. అల్లరికాకుండ రహస్యంగా జరిగిపోతే చంద్రంజీవితానికి భగ్నం రాకుండా నేను బాధ్యతవహించిచూస్తాను. లేదా— ఆమె యువరాజాగారి చేతిలోనుంచి"

'ఛీ! పశువా! యువరాజుఅని భయపడి శీలం బలిచేసుకొనే నీచులంకాదు. ఉత్తమవంశీయులం. అకారణంగా అవినీతిమార్గంలో రాజుప్రవర్తించడం అరాచకం- అన్యాయంకూడ—

'పల్లెలలో ఈపాటలు సాగిరావు. మీాకుటుంబమునకు కొంత రాబడినిచూప—"

"ఛీ! దుర్మార్గుడా! నోరెత్తితివా తలవగులుతుంది-" అని మున లితనంగా గారుకర్రను తీస్తూంటే వీరన్న వినీవినిపించనట్లు నోటిలో గొణుగుకొంటూ అక్కడనుంచి నడచిపోయాడు.

రంగా కేకలు విన్న అతనిభార్య రామయమ్మ తొందరగా

వీధిల్లోనికి వచ్చునప్పుడే పశువులను పొలంనుంచి తోలుకొనివచ్చిన చంద్రంకూడ అరుగు ఎక్కింది.

'ఎవరిమీద ఆ కేకలు?'

"వెధవ! వెర్రికూతలు కూశాడు. తగిన బుద్ధిచెప్పి పంపాను."

"ఎవడు? ఏమన్నాడు?"

'వీరన్న వెధవ! పిల్లిలావచ్చి పులిలామాట్లాడాడు"

'ఏమన్నాడండీ!"

'అమ్మాయి విషయంలో, వెధవ నీచంగా మాట్లాడాడు. ధనం ఆశచూపి తాగుబోతు యువరాజునంగతి నాతో చెప్పవచ్చాడు—'

"అంటే?"

'నాకు అర్థమైంది. రాఅమ్మా- నేనువినిపిస్తాను-' అంది చంద్రం అంతాగ్రహించినట్లు—

'ఎక్కడికి రావడం! యిక్కడవినిపించకూడదా?"

"యువరాజు నన్నుకోరుతున్నాడని వాడే నాతో వేడుకగా వినిపించబోయాడు. నేను మొగము వాచేటట్టు చీవాట్లువేసి పంపివేశాను. తాను తెలియక అడిగినందులకు నన్నుక్షమాపణ కోరుతూ నిన్న వెళ్ళిపోయాడు. ఈదినం నాన్నతోకూడ ఆమాటలే మాటాడ వచ్చినట్లున్నాడు-"

'వీడితల అమాంతంగా భగవంతుడు నరకా! యివామాటలు వీడుపట్టుకొనివచ్చింది! ఇట్టివృత్తులుచేసే అజమీాందారుల డబ్బుతో యిండ్లునింపుకొని యిండ్లుకొనుక్కొంటున్నాడు. లేకుంటే కానీరాబడిలేని ఈవెధవలకు ఈకొద్ది దినాలలోనే యింతఆస్తి ఎకడనుంచి వస్తుంది. అన్నారు రావమ్మగారు.

"పాపపు పనులకు చోరబడి, మానవత్వమును మరచిచరించే నీచులు ఎంతడబ్బుగడిస్తేమాత్రం ఫలితం ఏముంది? సంసారులను చెర

వచూచే దుర్మార్గులు అపాపఫలితం యిహంలో నేపొంది తీరుతారు—అన్నారు రంగాగారు దుర్వాసునిలా శపించే కంఠధ్వనితో—

"ఆత్మవంచన చేసుకొని బ్రతికే నీతిలేని వెధవలకు యముడు కూడ జడిసే దూరంగా ఉంటాడు. అందుచేతనే అట్టివారు చిరంజీవులై ప్రపంచంలో నిలచిపోతారు—" అందిరామమ్మగారు.

'వెధవ! చచ్చునాగమ్మ! ఈమారు అరుగుఎక్కనియ్యి పేడ నీళ్ళుచల్లి పంపుతాను-" అని కసురుకొంటూ రంగయ్యగారుఇంటిలోనికి నడుస్తూంటే చంద్రం రామమ్మగార్లు ఆయనను అనుసరించారు.

♦ ♦ ♦ ♦

"వీరన్నా—!'

"ప్రభూ!—"

"కాయా? పండా!'

"మొదటిమాటేనండి-"

"అంటే!"

'కాయఅన్నమాటేనండి ప్రస్తుతం-"

'అది ఎంతలోమాట? ఆశచూపావ్ కాదోయ్!"

"అనుకొన్నానండి. యౌవనబిగిలో పోతరించి ఉంది- మీవంటి అందగాళ్ళమాటచెప్పి కైపుఎక్కిస్తే ఒప్పుకొనపోతుందా అని అనుకొన్నాను—'

"ఇప్పుడు ఏమైంది. ఆమెతండ్రి ఒప్పుకొనవచ్చన్నావుగా!'

ప్రభువువారి మాటంటే కట్టుబడతారనుకొన్నాను. ఏమి ఆశ చూపినా ఆగకుండ తిట్టి పోశాడండి ఆముసలిగాడిదకొడుకు! వాడి గర్వానికి ప్రాయశ్చిత్తం జరుపకుండ మనం ఆపకూడదండి."

"ఊ! సరే—"

'ఆముసలాడు మనకాళ్ళదగ్గరకువచ్చే విధానం చూడలేరండీ బాబయ్యా!"

'అది యిప్పట్లో- తొందరలో జరుగుపనికాదు. బుద్ధిబలము ఉపయోగించి చేయాలి ఏపనిఅయినా-'

'చిత్తం. అప్పటివరకు ఆచంద్రం మనదేరాకువచ్చే అవకాశం అగుపడదు—'

"యింక ఏమీ ప్రయోజనం లేదంటావా!'

'లేదండి. ఆమున్సబుగారి కొడుకు ఆనంద్ అనే కుర్రాడితో దానిపెండ్లి స్థిరపడింది. ఆపిల్లకూడ ఆకుర్రాణ్ణి కోరుతూండడంచేత ఆవివాహం వచ్చేనెలలో చేయునిశ్చయములో ఉన్నారట.'

'ఆమెను స్వీకరించుకొను విధానం కోసమే యోచిస్తూయున్నాను-'

"అది చాల పెంకిరకం పిల్లండి. సాధారణంగా చిక్కేరకం కాదు. అంతకంటె మంచిపిల్ల ఉందండి. మనషివయసు పొంకమయాడు మూర్తులా అలాగే ఉంటుందండి. కాని రంగుమాత్రం కొంచెము నలుపు—'

"ముహంలోకూడ అంతటి అందం ఎల్లైగ్రామంలో ఎవరికీఉండదనే నావిశ్వాసం.'

'చిత్తం. ఆమాట నిజం. ముహంలో అంతటి కళ ఉండకపోయినా నేను చెపుతూండే పిల్లమాత్రం వయసులో మీకునచ్చుతుంది.

'ఎవరోయ్ మరి ఒకతె!—'

'కావలిస్తే నందలడిన తరువాత తమ గుడారానికి వెంటపెట్టుకొని—''

'అసలు ఎవరు ఆమె! యిప్పుడు ఎక్కడఉంటుంది!'

'పొలానికి పోతుందండి. యిప్పుడు అగుపడదు''

"దానితలిదండ్రులు ఎవరు! అదిమాత్రం సులువుగా వస్తుందని నమ్మకం ఏమిటి!'

దానిసంగతినాకు తెలుసండి. నామాటంటే అది కొట్టివెయ్యదు రాత్రివేళ వచ్చుటకు ఆమె తలిదండ్రులు—

అదంతా తమకు అక్కర్లేదు. నేను తెచ్చి మీాముందు ఉంచు తాగా! ఆధైర్యంఉంది కాబట్టే ధీమాగా చెపుతూన్నాను. రాత్రి వేళ అది ఎక్కడకు తిరిగివచ్చినా దానిమొగుడుకూడ దానిని అడ్డు పెట్టడు. ఏదో మిష చెప్పి నేను తెస్తానుగదండీ! చంద్రం విషయంలో ప్రియత్నం రైటుకాకపోతే అన్ని కేసులలోనూ అంతేనంటారా—! వీరన్న చెవిలో—

అంత నిర్భయంగా గలిగే ఆమనిషి ఎవరోయ్! నాకు ఇప్పటి వరకు ఏల తెలుపకుండ ఉపేక్ష చేశావు.

తమరు చంద్రం ఎంగలో ఉన్నారని ఆ ప్రియత్నంలో ఈ కేసు సంగతి చెప్ప మరచాను. అదిగాక ఈమనిషి మనం ఎప్పుడు రైటంటే అప్పుడే వచ్చేరకం కాబట్టి కొంచెం నిర్లక్ష్యంతో ఊరుకొన్నాను.

దానిభర్త వ్యవసాయదారుడేనా?'

పూర్ణయ్యగారి పొలంలో పనివాడు.'

అంటే- పాలికాపా?

చిత్తం—

వాళ్ళకులం.

అగ్రజాతివారండి.

మాల వాళ్ళా?

చిత్తం. మనకు మనిషితో నిమిత్తంగాని కులముతో ఏంపని!

వీరన్నా! నన్ను నీదృష్టిలో చులకనచేసుకొన్నావ్.

ప్రభువులు! అలా అన్నారేం.

నీచపు ముండలతో సాంగత్యమును కోరుతూన్నావని నీ తలంపా—?

లేదు ప్రభూ! సముద్రం అవతలదొరసాని అమ్మలతో పూర్వ సాంగత్యం ఉన్న తమకి కులవివక్షతతో నిమిత్తం లేదనుకొన్నానండి-

కావచ్చు. ఆదొరసానులకు వీళ్ళకూ పోలికయే ఉండదు. శుభ్రత ఎరుగని ఈమాలముండలతోనా నాకు సాంగత్యం—

ఈమాలదికూడ సంసారికమేనండి.

సంసారి మనతో ఎలవస్తుందని నమ్మతాను నేను!

అబద్ధం చెప్పను ప్రభువుల దగ్గర.

సింహం కోరిందా ఏనుగుకుంభస్థలమునే కోరుతుంది. నక్కవలె నానారకం మాంసములను కోరదని నీవుగ్రహించినప్పుడే నీవునా వద్ద ఉద్యోగమునకు అర్హుడవుకాగలవు.

చిత్తం. పొరపాటు పడ్డాను. క్షమించాలి.

చంద్రం తప్ప యితరుల మీదికి నామనస్సుపోదు. ఆమె నాకు అనుకూలపడు విధానంకోసమే మనం యోచించాలి.

చిత్తం. మీరు ఏలా ఆజ్ఞయిస్తే అలా నడచుకొంటాను.

ఆమెనుంచి నామనస్సు త్రిప్పుకోలేక పోతూన్నాను. తొందరలో ఆమెను అనుభవించు సుఖంకోసం నామనస్సు ఆతృతపడుతుంది.

బాగా యోచించాలి. అది చాల పెంకిరకంపిల్ల. చిన్న ప్రయత్నాలతో సాధ్యపడినదికాదు.

అవును. ఆమె పెంకితనమే నన్ను మరీ ఆకర్షణీయునిగా చేస్తూంది. ఆమె నావశం చేసుకొని జీవితమంతా అనుభవించాలనే తృష్ణ నన్ను బలవంత పరుస్తూంది- నాకు వివాహమే జరిగియుండకపోతే ఆ చంద్రంనే వివాహం చేసుకొనే వాడ్ని—

ప్రభువులకు ఒక సామాన్యకాంతతో వివాహమా!

"చలాకీగా — పెంకిగా చూచే ఆమెచూపు— ఆకండ్లలో మెరసే నిరంకుశత్వం- యౌవనశోభను పరిమళింపచేసే ఆమెఉరభాగపు సంపులు నాలోఎన్నడూ కలుగని ఎరుగని ఉత్తేజాన్ని కలిగిస్తూ

బాధింపచేస్తూందంటే ఆమె సామాన్యకాంత అంటావా! స్త్రీసంఘో గనుభరహస్యం ఎరిగిన ప్రతిపురుషుడు ఆమె పాదాలముందు సాష్టాంగ ప్రణతుడు కావలసిందే అని నేను చెప్పుతూన్నానంటే అతిశయోక్తి కాదు. ఆమెనుచూచిన మొదటిచూపులోనే పరవశుణ్ణయినాను. దానికి తోడుగా ఆమె విశాలనేత్రముల—"

బాబూ—!

'వీరన్నా! మోహపూరితమగు నామనస్సు అనిమిషంనుంచి పుష్పంవంటి ఆమెకోమలమైన ముహంనుంచి మరలలేకుండా ఉంది. మరువలేని మాయామోహినిలా నన్నుకట్టుగొన క్షలిగింది."

ప్రభువులు యోచించాలి. త్వరలోనే కోరినవరుని వివాహం చేసుకొనబోతూన్న చంద్రిం మీతోపరిచయానికి అంగీకరిస్తుందని నాకు తోచదు. బలవంతంమీాదగాని పనిజరుగనట్లు నాకుతోస్తుంది."

'బలవంతంవల్ల అల్లరికాగలదు. అంతకంటె మంచిమార్గములు అనేకం ఉన్నాయి—' అన్నాడు జమీందారీ విశ్వాసరావు.

"మంచిమార్గములా?"

"అవును వీరన్న! చూస్తావుగా—

'చెప్పండి బాబయ్యా— ఆమంత్రిం, నేనుకూడ ఆమంత్రాగ్ని పటించి ఆంజనేయుడు సంజీవిపర్వతం తెచ్చినట్లుచంద్రింనుఎత్తుకొని వచ్చి మీాముందు ఉంచుతాను—'

"అదికాదులే విధానం- మాయోపాయమే ఈపరిస్థితులలో అవసరం—"

"రావణాబ్రహ్మలాగన్నమాట!"

"అవును. ఎంతటి పతివ్రతనైనా మనం తలచుకొంటేపట్టియిచ్చుటకు రప్పించే యుక్తినాకు తెలుసు!"

"వినిపించి నాకుసంతసం కలుగచేయకూడదా ప్రభువులు!"

"నీనంతనం నాకు అవసరంలేదు. చూడువీరన్నా— ఆచంద్రిం సాయంత్రిం చీకటిపడబోవు ముందు పొలంలో ఉంటుందా!"

"ఊహూ- సందలడే వేళకు యింటికిచేరుకొన పొలంనుంచి బయలుదేరి పోతుందండి—'

"అదే! ఆవేళలో పొలంనుంచి యింటికి తిరిగివస్తుందిగదా!

"ఆ! తమ యింటి పశువులను తోలుకొని యింటికి విధిగా వస్తుంది.'

"మంచిది! ఆమెపొలంనుంచి రాకపోక త్రోవలునాకు ఎరింగించాలి—'

"ప్రభువులు యిప్పుడువస్తే చూపుతానండి. తమ ఆజ్ఞకాదనగలనా!"

"నీలకంఠరావునుకూడ నేను రమ్మన్నానని యిప్పుడే తీసుకొనిరా! ఆబాటలు మనంవెళ్ళి చూచిరావచ్చును."

"రావుగారిని మనతోడనే తీసుకొని వెళ్ళుటకు పిలచుకొనిరావాలా—?"

"అవును. ఆయనకూడ ఆబాటచూడాలి."

"చిత్రం. ఆతడుచూడడం అవసరం? బలవంతంగా దారికాసి మోసుకొని రావడానికా? కండపుష్టిఅయినాలేని నీలకంఠరావుగారు ఏమిచేస్తారండీ!"

"నీలకంఠరావుతో తొందరగా రావాలి. ఈలోగా గుఱ్ఱం తీసుకొని యిప్పుడే వస్తాను—"

"చంద్రిం యిప్పుడే పట్టుకొనే ప్రియత్నమా ప్రభూ!'

"కాదు. బలవంతంమీద పట్టుకొనడం మాపద్ధతికాదు. రేపు నేను చేయబోవు మాయోపాయానికి నీలకంఠం అవసరం ఉంది—'

"ఆమాత్రంపని నేను చేయలేనంటారా? నేను చేయలేనిపని నీలకంఠం చేయగలడు అంటారా!"

నీవు ఉండనేకూడదు. ఈఉపాయంలో నీవు అగుపడుతే పని చెడుతుంది—'

"చిత్తం. మీరెక్కడ ఉండమంటే అక్కడనే ఉంటాను.'

4

"ఆగు- చంద్రం—'

"ఎవరునీవు? ఎవరితో మాటలాడుతున్నావ్!'

చంద్రం- అని పిలచేగా ఆగమన్నాను-

"నాపేరును సంభోధించి నన్ను ఆగమని చెప్పే నీవు ఎవరవు!

'కనిపించడంలేదా? మనుష్యుడను. అందులోను మగవాడను. మగాడు ఆడదానిని ఏకాంత సమావేశంలో ఆగమనడంలో తప్పేముంది? సృష్టినైజంకదా?'

"అసందర్భముగా నోటవచ్చినట్లు పేలితే కొన్నిపండ్లు ఊడగలవని చెపుతూన్నాను-"

నీవు యిప్పటివరకు ఆజామిచెట్టు నీడలో ఎవరితో మాటాడుతూన్నావో నాకు తెలుసు- ఒకకన్య వివాహానికి పూర్వ మగాడితో మాటాడవచ్చునా? ఆతనితో అంతనీవు ఆనందంగా మాటాడిన నీవు నాతో అరగడియ ఆనందంగా ఉండడానికి సంకోచం దేనికి!—'

"పెండ్లికి ముందుగనే గర్భాదానసుఖమా?-"

'ఛీ!—పశువా!—నా త్రోవకు అడ్డం నిలువకు. నీవు ఎవరవ్!—జమీందారు చేత పంపబడిన కిరాతుకువా నీవు? జాగ్రత్త!-"

"జమీందార్!—వాడు ఎవరు!—వాడితోకూడ నీకు సంబంధముందా? —కాకొంటు వాం ఉన్నమే!"—

'నోటికొచ్చినట్లు వదరక తోవనుంచి తప్పుకో!- పశువులు ముందుకి పోతూన్నాయి—''

"వాటికి యింటి తోవ తెలుసు. నిన్ను నాకోసమే విడచి పోతూన్నాయి నీపశువులు—''

"ఏమిటిరా ఈమాటల చొరవ!—''

"చొరవకు ఏముంది!—మాటలతో వినకపోతె బలవంతం—' అంటూ ఆమె గాజులచేతిని పట్టుకోనబోయాడు—''

చంద్రం తోకతొక్కిన త్రాచులా ముందుకువచ్చి గట్టిగా అతని దౌడమీద 'చళ్' న లెంపకాయ కొట్టింద.

చంద్రం అతనితో ఆఖరు నిమిషంవరకు పెనుగులాడుతూ తోటలు ప్రతిధ్వనించునట్లు ఒకటి, రెండుమారులు అరచింది. కాని- అరవకుండ ఆమె నోటిని అతడు నొక్కివేయడంలో అలసటతో గట్టిగా అరవలేకపోయింది చంద్రం—

ఆ పెనుగులాటలో అలసిన ఆమెను అతడు పశుబలంతో ఆక్రమించుకొన్నాడు.

చంద్రం మరల రక్షణకొరకు కేక లేసింది.

జమీందార్ గుర్రపుస్వారి చేసుకుంటూ చంద్రం నిర్బంధింపబడుచున్న తావుకు వచ్చి నిలబడ్డాడు.

ఎవరది!—ఆ కేకలు పెట్టింద ఎవరు!—'' అని గర్జించాడు గుఱ్ఱంమీద ఉన్న జమీందార్ విశ్వాసరావు.

భీతిగా అతనివంక చూస్తూ దూరంగా లేచి నిలువబడ్డాడు. అప్పటివరకు చంద్రంను నిర్బంధిస్తూన్న ఆ పశుకాముకుడు.

చంద్రం తన చీరను సరిజేసుకొంటూ పౌరుషంగా

"చూడండి!—ఈ దుర్మార్గుడు వంటరిగా పోతూన్న నన్ను నిర్భయంగా చెరబట్ట చూస్తున్నాడు. ఎంత అరచినా విడువకుండ బాధించాడు. మీరు రాకుంటే నాప్రాణమే పోయేద—'' అని చెప్పు

తూంటే, ఆమె మాటలతో ఆ జమీందార్ ముఖంలో కోపమును సూచిస్తూ—

ఎవడవురా నీవు!—పశువా!—దారివెంట పోయే స్త్రీలను బందిపోటుగా దారికాసి పశు కామముతో పట్టుకొనచూచే నీవు ఎవరవు!—" అని గర్జించాడు—

"ప్రభూ!...ఈమెను నేను మోహించాను. విరహం అణచుకొనలేక దీనిని అనుభవించే వాంఛతో—"

"నోరుమూయ్!— నీ విరహం తీరడానికి మృత్యు దేవతను కౌగలించుకో—దుర్మార్గుడా!—" అంటూ జమీందారు తన మొల నుంచి పిస్టలును లాగి, అతనికి గురిచూచి 'ఢాం' మనిపించాడు.

ఆ దెబ్బతో ఆ కాముకుడు హా హా కారములతో నేలమీదకు ఒరిగి విల విల తన్నుకొంటూన్నాడు. చంద్రిం ఆశ్చర్యంగా ఆదృశ్యాన్ని చూస్తూన్నప్పుడు ఆమె ముఖంలో భీతిసూచన రేఖలు అగుపించాయి.

"ఏమిటి! హత్య!!'

అవును. నిన్ను బలవంత పరచినవానికి అట్టిశాస్తి జరగావల్సిందే'

ఈనేరం నామీదనా—!

భయపడకు. నేను యిప్పుడే తప్పించుకొని పోగలను. కాని—నీరాక ఈతోటనుంచి ఎవరైన గమనించిన నీకు ముప్పురాగలదు. జాగ్రత్త! నేను వెడుతూన్నాను:

'ఆగండి- నాకు భయంగా ఉంది. నలుదిక్కులా చీకటి అలుముకొనే ఈసమయంలో యిచ్చట నిలువలేను. తోటదాటువరకు మీరు సహాయంగా ఉండవలసినదిగా—

అదిగో పిస్టల్ షాట్ శబ్దానికి ఎవరో కొందరు ఈవంకకే పరుగెత్తుకొని వస్తూన్నారు. ఈశవం సమీపంలో నీవు ఉండకూడదు. రా! ఈగుర్రంమీద కూర్చో- రక్షించి నియింటివద్ద దిగువిడుస్తాను.'

గుఱ్ఱంమీదనా! నేనా—!"

త్వరపడాలి. యోచనకు యిహ కాలంచాలదు. నిజం తేలువరకు పరిభుత్వం నిన్ను ముందుబంధించి తీసుకొనిపోతుంది. దీనివల్ల నీముసలి తలిదండ్రులకు బెంగకలిగించినదానవు కాగలవు—

మీరు—

మీయింటిసమీపంలోనే నిన్ను విడుస్తాను. అనుమానించకు. ఆపదసమయం త్వరపడాలి—" అని తొందరపరుస్తూ జమీందారు విశ్వాసరావు ఆమెను తన గుఱ్ఱం ముందరభాగంలో కూర్చుండబెట్టుకొని గుఱ్ఱముసు పరుగెత్తిస్తూంటే స్వయువరంనుంచి రాణిసయుంక్తను పృథీరాజ్ తన గుఱ్ఱంమీద కూర్చుండబెట్టుకొని తనరాజ్యమునకు గొంపోయిన దృశ్యం జ్ఞప్తికివచ్చింది.

5

జమీందార్ విశ్వాసరావేనా?

అవును. దుర్మార్గుడు. మోసంచేసి తనబంగళాకు నన్ను మోసుకొనిపోయాడు—

రాత్రింతా- అచ్చటనేనా?

ఏమిచేయను? అక్కడ నన్ను రక్షించేది ఎవరు?

దుర్మార్గుడు! ఎంతటి ఘోరానికి సాహసించాడు!

త్రాగుబోతు! తుంటరి! నీచుడు—

అమ్మాయి! నిన్ను— వాడు—

ఆ! చెరచాడు. జంతువులా నన్ను ఉపయోగించుకొన్నాడు- కానీ అదిదొంగమాటలతో భయపెట్టి—

ఏదువకు తల్లీ! భగవంతుని యిష్టానికి మనము వ్యతిరేకించ లేముకదా?

కళంకినగు నన్ను ఆనంద్ అంగీకరిస్తాడా?

అమ్మాయి! ఈసంగతి వాళ్ళవరకు వేగా వెళుతుంది! జమీందారు వారికి తెలియబరుస్తాడంటావా?

వాడు తెలియచేయనంతమాత్రంలో నాకళంకం నన్ను విడచి పోతుందా? పతితనగునాకు—

అమ్మాయి!

ఈకళంకం దాచుకొని ఆతనికి మోసాన్ని జేయలేను. నన్ను ప్రేమించి నమ్ముతూన్న ఆనంద్‌కు నేనే మోసం చేయతలపడాలా— అంటూ కళ్ళనీళ్లుపెడుతూంటే —

పిచ్చిపిల్లా! వాళ్ళకుచెప్పుకొంటే నీకళంకం తీసివేస్తారా? నీజీవితం అల్లరిపాలు చేసుకోవడంకాదా?

ఈఅగ్నిపర్వతాన్ని రహస్యంగా నామనసులో ఎంతకాలం యిముడ్చుకొని ఆయనకు మోసంచేయగలను! నన్ను విశ్వసించి వివాహమాడచూచే ఆనంద్‌కి నాకళంకం తెలుపుకొనకుండ ఆతనిని దగా పుచ్చలేను—

దీనిలో మోసంగాని, దగాగాని ఏముంది! నీవు మనసుతో చేయని నేరానికి నీవాభాధ్యురాలవు! అందువల్ల నీభర్తకు నీవుమోసంచేసినదానవు కానేరవు —

అమ్మా! జరిగిననేరాన్ని ఆయనకు విన్నవించుకొని, నిరపరాధినని నిరూపించుకొనీ ఆయనయిష్టతతో వివాహం చేసుకొనడంలో శాంతిఉంటుంది- అప్పుడుగాని ఆవివాహం నాకు తృప్తిగాఉండదు. నాకళంకం ఆయనముందు మధ్యవరది దాచుకొనలేను.

"పిచ్చిదానా!—నిజ విషయం ఆతనికి ఎరింగిస్తే మగవాడు స్వార్థబుద్ధితో క్షమించగలుగుతాడా?- నీకు ప్రపంచ అనుభవం

చాలక అలా మాట్లాడుతూన్నావు. అతడు ఈర్ష్యావేశంతో న్యాయాన్ని గుర్తించలేక స్వార్థబుద్ధితో నీతో వివాహం అతడు వదలుకొన్నాడంటే నీ స్థితి ఎట్లు మారునో యోచించుకో!- అతనిచేత నిరసింపబడిన నీకు మరి ఎవరితోనూ వివాహం జరుగకుండ కూడ ఆటంకానికి కారణమౌతుంది!-వంశం గౌరవం నాశనమౌతుంది. ఈ దుర్వార్త వింటే మీ నాన్నగారు ప్రాణమే విడుస్తాడు—"

అమ్మా!— ఆనంద్ నన్ను క్షమిస్తాడనే నమ్మకం నాకుఉంది. అతని క్షమాపణతోగాని నాకు శాంతి ఉండదు. జీవితమంతా ఈ రహస్యాన్ని దాచలేను. అతనికి ద్రోహంచేస్తూన్నానేమో అన్న బాధ నన్ను దహిస్తూంటుంది—"

అమ్మాయి!—యిట్టి సంఘటనలు మగవారికి వినిపించి కష్టములు తెచ్చిపెట్టుకొనడం మంచిదికాదు."

అమ్మా!- భర్తకు తెలియకుండ కళంకచింతతో మనసులో కాల్చుకొంటూ జీవించడంలో మాత్రం ఏ సుఖముంటుంది!-

పిచ్చిపిల్లా!- యిది విని అతడు నిరసిస్తే నీస్థితి ఎట్లుమారునో గ్రహించ గలుగుతున్నావా?-నీ స్థితిలోపాటు మనా గౌరవంకూడ ఏ రూపం దాలుస్తుందోకూడ యోచిస్తున్నావా?-"

"అమ్మా!- ఆయన నన్ను క్షమిస్తాడు. నాకు జరిగిన అన్యాయం నా నేరముగా ఎంచరు. అతని ఓదార్పుతోగాని నాలో శాంతి ఉండదు-"

"చంద్రం- జాగ్రత్త!- వెర్రి ఊహలు పెట్టుకొని మమ్ములను అవమానముల పాలుచేయకు. ఎవరూ ఎరుగని ఈ అన్యాయ కళంకాన్ని అందరకు వినిపించి మమ్ములను అపహాస్యముల పాలుచేయకు. ఈ విషయం వింటే నీ ముసలితండ్రికి ఈనాడే గుండె పగులుతుంది-" అని తల్లి రామమ్మగారు కొంచెం మందలించే గొంతుకతో అదలించింది-"

"అమ్మా!- జరిగిన పాపంతో పాటు, భర్తకు మోసంచేసే పాపంకూడ నన్ను కట్టుకోనమని నీ ఆదేశమా?-"

"బలవంతంగా విధి ప్రేరణతో నీయిష్టం లేకుండానే జరిగిన ఆ పాపకార్యాం అపవిత్రత నీకు చెందదు. ఆ విషయం నీవు పూర్తిగా మరచిపోవాలి-"

'అమ్మా!-'

"చంద్రిం!- యిహ మాట్లాడ నక్కర్లేదు. నేను నీతల్లిని, నా అజ్ఞను నీవు పరిపాలించాలి. నీ శ్రేయస్సుకోసం చెప్పే నామాటలను ఆమోదించడం నీ ధర్మం. మరి పది దినములలో నీ వివాహం కానున్నది. తొందరపడి అవివేకంగా అతనికి ఆ సంఘటన వినిపించావంటే నీకేకాదు. ఈ యింటికే మోసంవస్తుంది. మా మర్యాద కాపాడుటకైనా ఈ రహస్యం మరియొకరి చెవిని వేయకూడదు——" అని తల్లి చెవుతూంటే మరి మాట్లాడలేక కంట తడిని తుడుచుకొంటూ చంద్రిం అక్కడ నిలువకుండ లోనికి నడచింది-

నడచిపోయే కుమార్తెవంక రామమ్మ దీక్షగా యోచనగా వొనిమిషం చూచి ఆమె వెనుకనే లోనికి నడచింది.

◆ ◆ ◆ ◆

"చంద్రిం!-"

"——"

క్రొత్తసిగ్గు కలుగుతూందా!

చంద్రిం! అలామాట్లాడకుండ ఊరుకొంటే ఏమనుకోవాలి! అంత ఆనందంగా నారాకకోసం ఎదురుచూచే నీవు నాలుగు దినముల నుంచి నాకు అగుపడకుండానే తప్పించుకొని పోతున్నావ్! ఇది పెండ్లి ముందు పెండ్లికూతురు సిగ్గుకాబోలు! ఈసిగ్గుతో నాకు అగుపడకుండ పోతే నాప్రాణం ఏలాకొట్టుకొంటుందో తెలుసా? నిన్ను అనుదినం కలుసుకొన అలవాటుపడిసనాకు——

ఆనంద్! అవును. నీకు నేను అన్యాయమే చేశాను- కాదు—ద్రోహమే చేశాను- నీకు అగుపడలేక పోయాను.

ఏమిటీ! చంద్రిం! నీకండ్ల వెంట కన్నీరా?

ఆనంద్ బాబూ! అని, యిహమాట్లాడలేక కెరటంలావచ్చే ఏడ్పును ఆపుకొనడంలో ఆమె పెదవులు ఒణకుతో లోనికి అణగి పోతూన్నాయి—

చంద్రిం! ఏమిజరిగింది. ఎందుకాఏడ్పు? వివాహ ఏర్పాట్లు ఏమైనా తారుమారు అయినవా? మరి మూడుదినములేకదా వివాహానికి వ్యవధిఉంది!

యింతలో, అపరంతరమా?

కాదు—

వివాహానికి అడ్డుకారణంకాదుగదా?

ఊహూ-

ఎవరికైన జబ్బుచేసినదా?

కాదు ఆనంద్!

చంద్రిం! నాకువినిపించడమా? ఏమిటి?

ఆనంద్, నీవు క్షమిస్తావనే ఆశతోనే యిచ్చటకు వచ్చాను. మనవివాహానికి ముందు ఈరహస్యం ఎరిగించకుండ నిన్ను మోసము చేయలేను. నేను ఎరిగిచేయని అపచారం—

అపచారమా? నీవా? నాపట్ల అపచారం చేయడమా—? నాతపనా?

అవును- నాపట్ల క్రౌర్యం జరిగింది! ఆదురాగతమునకు నేను ఎరకావలసివచ్చింది.

చంద్రిం! నీమాటలునాకు అర్థంకావడంలేదు-

నన్ను క్షమించగలవా ఆనంద్!

ఎందుకు కాదు! నీవు నాకు ఎదిరించకుండానే ఈ మౌనం ఎందుకు! నీవు నాపట్ల అపచారం జరిగించలేవు. నీ అంతరాత్మ నాకు బాగుగా తెలుసు కదా! చెప్పు- నీ విచారం ఉపశమించుటకు నా ప్రాణమునయినా యివ్వగలను.

నాకు తెలుసు- నన్ను క్షమిస్తావని, మనఃపూర్వకముగా నన్ను ఆదరించి అనుగ్రహం చూపడమే నాకు కావలసినది.

చంద్రా! నా వంకకు తిరిగి నీ విచారానికి కారణం వినిపించు- ప్రాణమైన యివ్వ వెనుదీయని నీ ఆనంద్ నీ విచారం ఉపశమింపచేయుటకు క్షమాపణయే యివ్వలేక పోతాడనే విచారపడుతూన్నావా!

ఆనంద్! ఈ అన్యాయం మనసులో యిముడ్చుకొనలేక ఈ నాడు బలవంతంగా హృదయ ప్రేరణతో ఈవలకు వచ్చాను.

చంద్రా! ఈనాడు చాల బేలగా మాటాడుతూన్నావు. నీలోని పెంకితనం చలాకీ ఈవిధంగా మార్చగలిగిన ఆవిచారవిషయం ఏమిటా అని నా మనసు కూడ వేగిరపడుతోంది. వినిపించు చంద్రా! మాట యిస్తూన్నాను- భయపడకు. పెంకితనపు మాటలలో చూచే నీముఖం ఈనాడు ఈ విషాదంలో చూడలేక పోతూన్నాను.

ఆనంద్! ఆ మాటలు నానోటితో విని పించలేను- ఇదిగో— ఈ కాగితంలో వ్రాసితెంచాను. ఇది అందచేయడానికే నిదగ్గరకు వచ్చాను- అని విచారంతో గొంతుకలోనుంచి ఉబుకుతూన్న దుఃఖాన్ని ఆపుకొంటూ ఆ ఉత్తరం ఒణకే చేతితో అతనికి అందించి తలను ప్రక్కగా త్రిప్పి, వంచుకొంది...

ఆ ఉత్తరములోని విషయములు అతని ముఖంలో భీకరరూపాన్ని తీసుకొని రాగలిగాయి.

అతనిలో తుఫాను రేగినట్లు సూచనలు ఆ కనుబొమల ముడితోనూ, ఎర్రపడ్డ కండ్లలోనూ, పెదవుల ఒణుకు ఆవేశంలోనూ అగుపిస్తూండడం చంద్ర గమనించి దిగులుగా తలవంచుకుంది.

ఉత్తరం చదవడం పూర్తిచేసుకొని, ఆ కాగితం పై రెండుచేతుల తోనూ చింపి నులుమివేస్తూ తలఎత్తి ఆమెవంక చూచాడు.

చంద్రిం! మంచిది! యిప్పుడు నీవు ఏమిచెప్పుకొన వచ్చావు.

నిజం ఎరిగించి క్షమాపణ వేడుకొని, అంగీకరించి అనుగ్రహించమని వేడుకొనవచ్చాను.

చంద్రా! ఆనంద్ పరువు, పౌరుషంలేని చవటివ్యక్తి యని ఊహించి అడుగవచ్చావా? జరిగింది! జరిగినది ఆనంద్ హృదయంమీద సమ్మెట పెట్టు—

ఆనంద్; అనుగ్రహించలేవా?

ఒకడు కక్కిన ఎంగిలికూడుకొరకు ఆశించే నీఛజీవినికాదు నేను. నాకూ పౌరుషముంది. వాడు ధనికుడైనంతమాత్రములో ఎంగిలిచేసి విడచిన వస్తువును ఆదరించవలసిన అవసరం నాకు ఏమిఉంటుంది! అతని అధికారములో లొంగి నృశతపడవలసిన నిమిత్తం నాకులేదు.

ఆనంద్! అతనికార్యదోషం అనుభవించవలసినది నేనా; న్యాయాన్ని గుర్తించలేవా? అంటూ మాటలు ప్రకటింపలేని బాధను ఏడ్పుతో అతనిముందు ప్రకటించుకొంది.

చంద్రా! ఇందునీవు ఎరిగిచేసిన దోషంలేదని నేను ఎరుగుదును. నామనస్సుఎలనో నిన్ను అంగీకరించలేకపోతోంది. పొరపాటున విషం కలుపబడిన పదార్థమును మనము తెలిసి భుజించగలమా?

ఆనంద్! యిప్పుడునేను ఏమిచేయ్యాలి! ఎక్కడకుపోవాలి... అంటూ ఆమె విచారంతో గొంతుకలోనుంచి ఉబుకుతూన్న దుఃఖాన్ని అపుకొంటూ మాటాడుతూంటే,

చంద్రా! ఏమిచేయను. నన్ను చిత్రవధచేసినా నాప్రాణి యింతబాధపడేది కాదేమో! నీకు వశమైన నాశక్తులన్నీ ఈనిముషంలో తిరుగుబాటు చేస్తూన్నాయి. ఈవిషాదభయంకర విషయం నా రక్తంను వేడిపర్చి ప్రతీకారంకోసం పరుగులెత్తిస్తూంది. ఒకరిచేత ఎం

గిలిపర్చి విడచిన వస్తువువెంత గొప్పదైనా ఆశించి, స్వీకరించడం ఉత్త మవంశీయుల లక్షణంకాదు. చంద్రా! నిన్ను వివాహం చేసుకొన లేనని చెపుతూన్నందుకు క్షమింపవేడుచున్నాను. అని ఆనంద్ ఆమె వంక చూడకుండానే చెప్పుమాటలకు ఆమెకండ్లు క్రోధరూపాన్ని దాల్చినాయి.

స్వార్థపరుడా! అర్థమైంది నీప్రేమ. మాధవప్రవర్తులుగలమాయా జీవివని తెలుసుకొనలేకపోయాను. విశాలహృదయంగల మానసివనీ దురభిప్రాయపడి నన్ను నేనే మోసం చేసుకొన్నాను: మంచిది,నీఅను గ్రహంగాని, క్షమాభిగాని యిహనాకు అక్కరనేలేదు- వెడుతూ వున్నాను...

చంద్రా, ఆతనిచే చెరుపబడిన నీవు ఆతనినే వివాహం చేసు కొనడం మంచిదని-

ఆగు! నీసలహాలను అడుగుటకు నేను యిచ్చటకు వచ్చియుండ లేదు_నాతలిదండ్రుల వంశగౌరవం కాపాడువిషయప్రశ్న యిప్పుడు నాముందు నిలచిఉంది. దానికొనమో యోచింపవలసిఉంది. అదే యోచిస్తూన్నాను. సరే_ ఆవిషయం నేను చూచుకొంటాను. సెలవు. వెడుతూన్నాను.

అభిమానానికి బదులు అసూయ- అనురాగానికి బదులు ద్వే షం- సహకారానికి బదులు ప్రతీకారం- పరమార్థానికి బదులు స్వా ర్థము ఆతనిలో విశ్వరూపం దాలుస్తూంటే ఆనంద్ ఆమెను న్యాయ దృష్టితో చూచి అనుగ్రహించలేకపోయాడు.

పురుషుల సహజస్వార్థం ఆతనిని ఆవేశించి ఆమెను తృణీకరింప చేసింది___

ఆమెను తృణీకరించిన ఆతనమనస్సు ఆమె నిష్క్రమణతో వేదించి పీడించినట్టయింది.

చంద్రిం తన తిరస్కారముతో ఏమియుపద్రిమునకు లోనవు తుందో అనే సింపతీ- ఆతని హృదయంలో ఒకమూలనుంచి తలఎత్తు తూంటే ఆనంద్ అక్కడ నిలువలేక వెనుతిరిగి నడచిపోయాడు.

—

6

వీరన్నా! చంద్రిం పెండ్లి ఆగిందంట కదూ!

ఆ! ఆఆనంద్‌గాడు పట్నం పారిపోయినాడట. అందుచేత పెండ్లి ఆగిపోయింది.

పోవడాని కారణం?

అదే తెలియకుండా ఉందండి ప్రిభూ!

అదంటే వాడికి అపరిమిత అనురాగంఅటకదూ!

అట్టిపరిస్థితిలో వివాహానికి ముందు అదృష్టాన్ని కాళ్ళ దన్ను కొని అగుపడకుండ పోవడంఏమిటి.

తని ఆ వేశించినప్పుడు అదృష్ట దేవత పిశాచిలాగే అగుపడ వచ్చును కదా!

ఇది ఏదో విచిత్రింగానే ఉంది.

లేకపోతే_ చంద్రిం మీావల్లచెడిన సంగతివాడికి అంది యుండలేదుకదా.

ఛా! ఆపని జరిగియుండదు. దానివివాహానికి అడ్డుపడి జీవితం నాశనం చేయడం మనకు అక్కరమాలిన పని. మనవాంఛ తీర్చుకొని వంచివేయడంవరకే మనపని...

తమరువాడికి తెలియబరిపించారని నాఉద్దేశంకాదండి దొరా!

మరి! ఈరహస్యం మనముగ్గురిలో తప్ప మరిఎవరికి తెలియదు కదా! నీలకంఠంనకు ఈఊరివారు తెలియనే తెలియరుకదా!— నీవుచెప్పావు. నావల్ల తెలుపబడలేదు. చంద్రం తానే సిగ్గువిడచి చెప్పుకొనలేదు. మరియొకలా వాడికి తెలియడానికి మార్గం ఎక్కడిది.

కోరి వివాహం చేసుకొనేపిల్ల దొరకినప్పుడు ముహూర్తం ముందు యిల్లువిడచి పోవడం అందరికి ఆశ్చర్యంగనే ఉంది.

"అది మళ్ళీ ఎవరిచేతిలో పడనున్నదో!- దానిని కట్టుకొని అనుభవించేఅదృష్టం ఎవరికి వ్రాసియుంచాడో భగవంతుడు!-'

"చిత్రం. నీలకంఠంగారు బలే తమాషాగా నాటకం ఆడారండి. మీచేతి పిస్తోలుదెబ్బ తిన్నట్టు అంత నేర్పుగా ఆయన నటించకపోతే అది మీ గుఱ్ఱం ఎక్కేదికాదండి. చాల ఆగతాయిరకం పెంకిపిల్లండి చంద్రం. అది మీగుఱ్ఱంమీద మీతోవచ్చి వేసిందంటే అసలు నేను నమ్మలేకపోయాను-'

ఆగతాయిరకం పెంకిపిల్లండి చంద్రం. అది మీ గుఱ్ఱంమీద మీతో వచ్చి వేసిందంటే అసలు నేను నమ్మలేకపోయాను-"

"యుక్తితో ఎంత పెంకిదాసినైనా కట్టివేసి అనుభవించగల శక్తి మనలో ఉంది-"

"బంగళాలో అల్లరిచేయకుండా ఊరుకొందాండి!-'

'దాని అల్లరి యిక్కడ ఎవరు వింటారోయ్!- తప్పించుకొన ఎన్నివిధాల ప్రయత్నించాలో ప్రయిత్నించింది. ఎంత బ్రతిమాలినా లొంగకుండ, నేను చూపిన ఆశలను లెక్కచేయకుండ చాలా శ్రమపెట్టింది. చివరకు బలవంతం చేసి సింహములా లంఘించి నా కామం తీర్చుకొన్నాను- ఆసుఖంలో చేయునదిలేక మూర్ఛిల్లినట్లు కండ్లుమూసుకొని కదలకుండ నేలమీద పడిపోయింది. ఆమె మూసిన

పెద్దకండ్ల అందాన్ని చూస్తూ ఆమె సౌందర్యమును తనివితీర అనుభవించాను. తృప్తితీర అఘ్రాణించి వశపరచుకొన్నాను-'

ఆమె పెండ్లి ఆగిపోవడంతో ఆమెతండ్రి రంగాప్రసాద్‌గారు జెంగతో మంచం ఎక్కారు. అతనికి సేవచేయడంలో చంద్రం అసలు ఈవలకు రావడమేలేదు.

జబ్బుచేసిందా!- ఆ ముసలివానికి ఆ స్థితిలో జబ్బా!-

అవును. అందుచేతనే యిహ అతడు బ్రతుకుతాడనే ఆశలేదని చెప్పుకొంటూన్నారు మా ఊరివారు.

అరే!_అయితే చంద్రం చాల ఆపదలో చిక్కఉందన్నమాట

అవును. ఆ మొగదిక్కు ఒక్కడూపోతే వారిగతి ఏమికావాలనే సంతాపం వారిని-

వీరన్నా!- ఈ స్థితిలో ఆ ముసలి రంగారావుకి మనం వైద్యం చేయించి బాగుపరపించ ప్రయత్నం చేశామంటే చంద్రం మనకు సానుభూతిచూపుతూ మచ్చికపడదంటావా?-

వద్దు బాబూ!- నాకు తెలుసు, రంగాగారి భార్య రామమ్మగారుకూడ చాల పట్టుదల అయిన మనిషి. తనకు జరిగిన చెరనుగూర్చి చంద్రం తల్లిదండ్రులకు చెప్పియే యుంటుంది. అది పరాభవంగా ఎంచి మనలను దూషించక విడువరు_

వీరన్నా!- మరి ఉపాయం లేదా!-

ఒకటేమార్గం-

ఏమది?—

నారయ్యశ్రేష్టి లేడూ!- అతడే ఆయింటి వైద్యుడు. అతని ద్వారా కొంతపని జరిగించుకొనవచ్చును-

అది ఎలా సాధ్యపడుతుంది!-

శ్రేష్టి డబ్బులంటే ఆశపరుడుకదా!- అతనికి డబ్బు ఆశచూపితే ఏపనిఅయినా చేస్తాడు.

ఆతనివల్ల మనకు ఏమికాగలదు?

చంద్రిం ఆశ్రేష్ఠియింటికి తండ్రిమందుకొరకు వస్తూంటుంది-"

శ్రేష్ఠి యిల్లు ఊరుచివర కొబ్బరితోటలో కదూ!

అవును.

పూర్వంవలె చీకటివేళలో రాదుకదా!

ఊహూ! బలవంతంచేసి అక్కడనుంచి తీసుకొనిరా ప్రయత్నం చేసిన ఎడల ఊరువాగంతా మీాదపడకమానరు. చాల ఉపద్రవము జరుగుతుంది—

మరినీవు చెప్పు ఉపాయం?

వినండి- శ్రేష్ఠి మీామాటకు అడ్డుచెప్పడుకదా!

డబ్బు ముందుగా పారివేస్తే శ్రేష్ఠి ఎంతటిపనికైనా సిద్ధం. తని సంగతినాకు పూర్తిగా తెలుసు—

రంగాగారి యింటికి శ్రేష్ఠివెళ్ళి జబ్బుమనిషిని పరీక్షించి యింటిదగ్గరమందు యిస్తానని చెప్పి చంద్రింను వెంటపెట్టుకొని తనయింటికి తీసుకొని రావాలి.

ఆతరువాత—

నారింజరసం మర్యాదకోసం యిచ్చినట్లు చంద్రించేత ఆయన త్రాగించాలి.

దానివల్ల ప్రయోజనం?

ఆనారింజరసంలో మీాదగ్గరఉన్నదని నీతోచెప్పిన మత్తుమందు అందులోకలిపించి త్రాగించాలి.

స్పృహతప్పిన తరువాత ఆమెను శ్రేష్ఠి మనకు వప్పగించాలని నీఊహ కదూ!

అవును- అలాగే జరిగించాలి. స్పృహవచ్చిన తరువాత మన

బంగాళాలోనే బంధింపబడుతుంది. ఈమారు దానితో చనువుచేసుకొనుటకుకూడ అవకాశం ఏర్పడుతుంది.

ఏదోలా మరియొకమారు చంద్రం నాకు అందడమే కావాలి- శ్రీస్వామిని నామాటగా యిక్కడకు పిలుచుకొనిరా? ఈరకం స్త్రీలను వశపరచుకొనుటకు భద్రపరచిన మత్తుపదార్థం తంత్రంగా ఆరెంజి రసంలో కలిపించి ఆమెచేత త్రాగించవలసిన బాధ్యత ఆతనిమీదనే ఉంచుతాను——

ఆదెబ్బతో చంద్రం తిరిగిమనకు చిక్కనదన్నమాటేగా——

మంచిఉపాయమే చెప్పావు వీరన్నా! ఇదిగో ఈయిరువదిరూపాయలు నీకు అడ్వాన్సు బహుమానం.

ఎంత తెలివి తక్కువగా ప్రవర్తించి యిక్కడకు వచ్చావురా! కర్తవ్యతా మూఢున్నాయి. వివేకాశూన్యుండనై యోచనశక్తి లేక, న్యాయాన్ని చూడలేక అప్పటిఉద్రేకంతో ఆమెను తృణీకరించి త్రోసిబుచ్చాను.

పిచ్చివాడా! ఆమె తనకు జరిగిన అన్యాయంగూర్చి నీముందు మభ్యపరచలేక, ద్రోహ చింతను భరించలేక వివాహానికి ముందు విశాలహృదయంతో నీతో చెప్పుకొనవచ్చిన ప్రేమికురాలికి యిదా నీవుచూపవలసిన సానుభూతి! ఆమె ఎరిగిఉండి చేసిన అన్యాయంగాని అక్రమంగాని ఏమిఅగుపించిందనితృణీకరించి ఆమెను చిన్నబుచ్చావ్. ఆనంద్! ఆమెకు అక్రమంచేసి పంపివేయగలిగావ్. పశ్చాత్తాపబుద్ధితో నీతో——

అచ్యుతం! నాజ్ఞానేంద్రియాన్ని తెరిపించి న్యాయాన్నిచూపావు. నిజం! నాచంద్రం నన్ను మనఃపూర్తిగా ప్రేమించి నాతో వివాహం కోసమే అనేకసంబదాలను త్రోసిబుచ్చింది. నేను పట్నంలోచదువు సంధ్యలులేనివాడినైన చెడిపోయానని విన్నప్పుడుకూడ,

నన్ను క్షమించి నాతో వివాహంకోసం సాహసవతలిదండ్రులతో వాదించి కోరుకొంది. నా ఆనందంకోసమే నన్ను అనుదినం రహస్యంగా కలుసుకొని లాలించేది. అట్టి నా అదృష్ట దేవతను తూలనాడి త్రోసి బుచ్చాను.

ఆనంద్! యిప్పటికైనను మించిపోయిందేముంది! తిరిగి నీగ్రామం యిప్పుడే చేరుకో! ఆమెను కలుసుకొని నీతిరస్కారణకు క్షమాపణ వేడుకో! ఆమెను వివాహం చేసుకొనుటకే ప్రయత్నించు—

అచ్యుత్! ఏముఖంతో తిరిగి మాగ్రామం చేరుకోగలను నేను! వివాహం ఆపి ఆకుటుంబమునకు తీరని సంతాపం కలుగచేశాను. నాయందు ప్రేమనుచూపి నన్నే వివాహమాడదలంచిన నాచంద్రికకు అపకారంచేసి మరల ఆమెను ఏలా చూడగలను-

ఫరవాలేదు. ఆనంద్! ధైర్యం వహించు! లే. వెళ్ళు. ధీరబుద్ధితో ఆమెనే వివాహంచేసుకో! నీ కఠోర మధనమదాంధతతో చెలరేగిన అవినీతి పనులను అణచడానికి ప్రతిజ్ఞ చెయ్యి! ఆజామీందారుమీదనే ప్రతీకారదీక్ష వహించి బుద్ధిచెప్పు! లే! మనస్సు దిట్టపరచుకో! చంద్రిక నిన్ను క్షమిస్తుంది. నిన్ను తిరిగి వివాహమాడుటకు సంతసపడుతుంది.

నిజమా! అత్తగౌరవం ఎరిగిన చంద్రిక నాతిరస్కారణకు కోపించకుండ క్షమించగలదా! ఆనంద్‌ను పూర్వంవలె ప్రేమిస్తుందా!

"స్త్రీప్రేమను నీవు ఎరుగవు. ఆమె నిన్ను క్షమించి స్వీకరిస్తుంది- మగవారిస్వార్థం స్త్రీప్రేమకు సంకటకలిగించుకొని మనస్సును నీచపరచుకొనదు. అట్టిప్రేమికునికి ప్రాణమయిన యిస్తుంది. త్వరపడు- వెళ్ళు"

"అచ్యుత్! నాకిప్పుడు తెలిసింది నా అజ్ఞానమును పారద్రోలిననీకు నమస్కృతులు. ఇప్పుడే వస్తాను. ఆమె కాళ్ళమీదపడి క్షమా

వణకోరుకొని వివాహమాడతాను. అని అనంద్ అంటూంటే ఆతని మిత్రుడు ఆతనికి కోటును తొడగి తొందరగా ఆపల్లిగ్రామం పంపి వేశాడు.

7

'ఓ! ఆనందా!...ఎప్పుడు తిరిగినీరాక!—'

"ఈదినం సాయంకాలమే-"

"యింటివద్ద అగుపడ్డావా?"

"ఆ! రంగాగారిని చూచి పోవడానికి వారియింటికి కూడా వెళ్లాను."

"రంగాగారి యింటికా?...అవును. పాపం ఆయనకు యిప్పుడు ఏలాఉంది!—"

"జబ్బుస్థితిలో కదలలేకుండానే ఉన్నారు. చూడు వీరన్నా!— సాయంత్రం నాలుగుగంటలకు ముందుకువెళ్లిన చంద్రిం యింతవరకు యింటికి రాలేదని ఆమెతల్లి రామమ్మగారు కంగారుపడుతున్నారు."

"ఐతే శాస్త్రిగారి యింటికేమిపోక!-'

"అవును. ఆమెను కలుసుకొని తీసుకొనిరావడానికే"

"వెర్రిమారాజులు!— అందుచేతనే అది మిమ్ములను అలా ఆడించే పేరుకోసం మిమ్ములను భర్తగాపొంద ప్రయత్నిస్తూంది"

"వీరన్నా!—ఏమిటి నీమాటలు!-"

అబద్ధంచెప్పడానికి నాకేం కావాలిబాబూ!- మొదటినుంచి సాతకాతాయేగా!"

"వీరన్నా!—నాకు ఏవో మోసపు మాటలను వినిపిస్తున్నావు"

"లేదండి—ఇప్పుడు వెళ్ళి జమీందారుగారి పడకగదిలోకి రహస్యంగా అద్దాలతలుపులలోనుంచి పొంచిచూడబట్టె అక్కడ ఆ చంద్రిం ఆయనతో మధురమయ దేవత్వసుఖాన్ని అనుభవిస్తుంటుంది అప్పుడే మీకు అర్థమౌతుంది."

"పద- నా కండ్లతో స్వయంగా చూచువఱకు విశ్వసించలేను.' అని ఆనంద్ అంటూంటే వీరన్న విషపునవ్వుతో ఆతనిని వెంటనిడుకొని జమీందారుగారు బంగాళావంకకు బయలుదేరాడు.

వీరన్న ఆనందకు దారిచూపుతూ అవంకకు తీసుకొనిపోయాడు.

వీరన్న ఆగది అద్దములకిటికి ప్రక్కకు చేరి ఆగాడు.

ఆనంద్ ఆతనిని అనుసరించాడు.

చంద్రిం మొహమల్ పరుపుమీద పడుకొనిఉంది—

జమీందారు ఆమెప్రక్కనే కూర్చుని ఆమె ముఖంమీద మూగుతూన్న ముంగురులను సరిచేస్తూ ఆమెశరీరాన్ని స్పృశిస్తున్నాడు.

"ఆనంద్ బాబూ!— చూడండి! చంద్రిం ఆతనిగదిలో ఎంత స్వేచ్ఛగా నిద్రిస్తుందో!- ఆమెను తనదానిగా చేసుకున్న జమీందారు ఆమెప్రక్కనే శరీరాన్ని తాకుతూ—" అని వీరన్న చెపుతూండగనే ఆనంద కండ్లు లోపలదృశ్యాన్ని చూచాయి-

ఇహ ఆగలేక పరుగున వెళ్లి బంధింపబడిని అద్దముల పెద్దతలుపును 'పెడీ'లున తన్నేడు

అద్దములు పగిలి పెద్దచప్పుడుతో తలుపువిడిపోయింది.

వీరన్న ఒక్కపరుగుతో అక్కడనుంచి మాయమయ్యాడు-

"రాక్షసీ!— ఛీ!- నన్ను మాయచేయతలపడిన వ్యభిచారిణివని యిప్పుడు స్వయంగా తెలుసుకొన్నాను.' అని ఆనంద్ ఆకలిగొన్న

సింహములా అరవడంతోనే పక్కమీదపరున్న చంద్రిం కండ్లు తెరిచి-

"ఎవరూ?- నాఆనందా?— నేనుఎక్కడఉన్నాను? ఆనంద్!- ఆనంద్—' — అని చంద్రిం ఆశతో నిద్రనుంచి మేల్కొంచినట్లు లేచి నిలువబడింది.

"ఎవడవు నీవు, నాబంగాళాలో కాలుపెట్టి ఏధైర్యంతో వచ్చావ్—"

"మోసబుద్ధి,— మీయిరుపురిపాగాలు తీయడానికె కాలు డనై నీగదికివచ్చాను-'

"మంచిది జాగ్రత్త— అడుగుకదలినీవా. నాపిస్టలుకు ఎరకా గలవు." అంటూ పరువుకిందిపిస్టలును తీసి ఆనందువంకకు గురిపెట్టా డు జమీందారు.

పిస్టలు ఆతనిచేతినుంచి జారి చంద్రిం కాలుముందుపడింది-

ఆనందును విసరువచ్చి జమీందారు ఆపిస్టలు అందుకొనడానికి పరుగెత్తుకొనిరా చూడగా చంద్రిం ఆపిస్టలును తొందరగా అందు కొని ఆనందుదగ్గరకు విసరింది. ఆనంద్ ఆపిస్టలును అందుకొని జమీం దారుకి గురిపెట్టి ధాం మనిపించాడు.

తోడనే జమీందారు విశ్వాసరావు హాహాకారాలతో విలవిల తన్నుకొంటూ నేలగూలాడు.

8

జమీందారుని తానే స్వయంగాచంపినట్లు అంగీకరించి వాం గ్మూలం యివ్వడంచేత హత్యానేరం చంద్రింమీద పడింది.

ఆనంద్! ఈమన వీడ్కోలులో ఈవిధంగా ఏడ్చి నన్ను ఆవేదపరచకు. నాకు ఏమీంతోచేదు. నన్ను మరచిపో—!

జమీందారుబంధువులు, లేనిసాక్ష్యములనుకూడ దీసి కేసు బలపరచడంచేత మానసంరక్షణకొరకు చంపానని చంద్రిం వాదించిన వాదనలకు సాక్ష్యంలేక కోర్టువారు ఆమోదించలేదు.

నేరం చంద్రింమీద బలపడింది.

న్యాయస్థానం ఖూనీనేరమునకు ఆమెకు ఆదినమే ఉరిశిక్షను విధించినట్లు తీర్పుయిచ్చారు.

మరి నాలుగుదినములలో చంద్రిం ఉరితీయబడుతుంది.

జయిలర్ పర్మిషన్‌తో ఆనంద్ ఆమెను కలుసుకొని చెరశాల యినుపకటకటాల దగ్గరకు నెమ్మదిగావచ్చి గంభీరపడితో నోటమాట రాక ఆగాడు—

వార్డెన్ చంద్రింను. ఆతడు నిలచిన స్థలమునకు సమీపంలోనికి తీసుకొని వచ్చాడు—

ఎవరూ? ఆనంద్‌గారా?

అవును. ఆపాపినే నేను? నేనుచేసిన నేరం నీనెత్తినితోసి శాంతిగా భూమిమీద నిలువచూచే కర్కసహృదయుడను నేనే—

ఆనంద్? విచారించకు. నాప్రాణములుకూడ నాప్రేమికుని రక్షణకొరకు బలిగా యివ్వగలిగిన అదృష్టానికి నేను సంతసపడుతూన్నాను. ఈచావువల్ల నాకుపరముంది. ఆనంద్! విచారించకు. నన్ను శాంతివచనములతో యిప్పట్లో పంపాలి. నాఆత్మను ఎవరు చంపగలరు. అది నీప్రేమపరిచయముకోసం, నీసేవకోసం నీఛాయలలోనే తిరుగుతూంటుంది. విచారించకు.

నిజం! యిప్పుడు గ్రహించాను. ఇదంతా వీరన్న శ్రోత్రుంలు చేసిన మోసము.

చంద్రా!—

ఆనంద్! ఒక్క మాట. ఇప్పుడే నా ముసలి తల్లిదండ్రులు నన్ను చూచి పట్టలేని దుఃఖంతో యింటికి వెళ్ళారు. వారిని ఓదార్చి ధైర్యంచెప్పి వారిని ఓకంట చూడవలసినదిగా నా ప్రార్థన—

చంద్రా! నా జీవితమంతా వారికి సేవచేస్తాను—

'నా అపచారములు మన్నించు ఆనంద్!- నిర్దోషిని, అనికంఠ తడితో దుఃఖాన్ని ఆపుకొనలేక దగ్గుస్వరంతో చంద్రం అంటూండ గనే ఆనందు మాట ఆమెకు అందకుండానే అప్పటికే చాలా టయిము అయిందని యమకింకరునిలా ఆజయిలువార్డెను ఆమెను లోనికి తీసుకొని పోయాడు—

ఆనందు పగిలిన హృదయంతో అక్కడనే కూలబడి పోయాడు-

సంపూర్ణం

సూచన

మాయచేయబడి బలవంతంగా చెరుపబడిన స్త్రీ కళంకిత అగునా?

మలినపడని హృదయంగల స్త్రీ నిష్కళంకిత కాదా?

పశుకామబుద్ధితో ఇతరులచే చెరపబడిన స్త్రీ ఎరిగిచేయని నేరానికి సంఘం సానుభూతిచూపి ఆదరిస్తుందా?— అనే ప్రశ్నలజవాబే ఈ కథయొక్క సారాంశం-

ఇట్లు

మీ మానాపురం

హెచ్చరిక

సుప్రసిద్ధ నటీనటులగు సి. యస్. ఆర్; గండి
కోట; రేలంగి; మిస్ సుభద్రలేగాక కవితా
కళానిధి శ్రీయుత బలిజేపల్లి; కొచ్చెర్ల
కోట; పులిపాటి సోదరులు; శ్రీమతి
పూర్ణిమ; శ్రీమతి కళ్యాణి మొద
లగు ప్రఖ్యాత స్త్రీను తారా
గణంతో నటింపబడి సినీ క్రిటిక్ ల
ఆదరణతోపాటు వివిధ పత్రికా ప్రశంస
లను అందుకొన్న ఆధునిక సమస్యలను
సంస్కరించే సాంఘిక స్టేజి నాటకము—

రేవతి

రెండవముద్రణలో ఉంది. నేడే కాపీలకొరకు
త్వరపడండి

వలయువారు :—

కాతు బుక్కు డిపో,

పబ్లిషర్సు రాజమండ్రి.